---

పల్లవి: కలియుగ వైకుంఠపురి సిరి గల వేంకటగిరి

ఏరి కోరి నిలిచినాడు ఈ గిరి పై శ్రీహరి |2|

బ్రహ్మ లోకమున వీణా నాదలోలుడైన ఆ బ్రహ్మపై భృగువు ఆగ్రహించెను

పూజార్హత లేకుండునట్లు శపించెను

కైలాసమున కామ తాండవమున మునిగి తేలు

శివపార్వతులను జూచి సివమెత్తెను భృగువు

అంగన లోలుడా ఇక నీకు లింగ పూజయే జరుగు గాక

ఓం నమో నారాయణాయ .......................

వైకుంఠమున విష్ణు వైబోఘం గాంచి ఎగసి లక్ష్మినివాసమౌ హరి ఎదపై తన్నెను

మహా అపరాధము చేసితి మన్నింపుము నీ పాద సేవా

భాగ్యము ప్రసాదింపుము అని భృగు పాదములదిమెను అజ్ఞాన నేత్రమును చిదిమెను

ఈ అవమానమును నేను భరింపలేను భృగు పాదము సోకిన నీ ఎదను నిలువ జాలను

అని చిటపట లాడుచు శ్రీ హరిని వీడెను

శ్రీ సతి విరహితుడై శ్రీ వైకుంట విరక్తుడై ఆదిలక్ష్మినే వెదకుచు అవనికి తరలెను |2|

గోవింద గోవింద గోవింద గోవింద గోవింద గోవింద ....

హరి పాద ముద్రల తిరుమల ఆనంద నిలయమాయను

కలియుగ వైకుంఠపురి సిరి గల వేంకటగిరి ఏరి కోరి ఈ గిరి పై శ్రీనివాసుడాయె హరి

గోవింద గోవింద గోవింద గోవింద గోవింద గోవింద ....

పుట్టలోన తపముచేయు పురుషోత్తముడు లక్ష్మి లక్ష్మిఅని పరితపించెను

హరుడు అజుడు హరుడు అజుడు ఆవు దూడలుగా మారగా



www.telugulyrics.org

---

క్షితి పతి పై క్షీరధార కురిసెను గోపాలుడు కోపముతో గొడ్డలి విసిరెను

అడ్డుకున్న పరమాత్ముడి పసిడి నుదురు పగిలెను

కాలమంతా ఎదురుచూచి కన్నులు కాయలు కాచెనయ్యా కన్నయ్యా|2|

నా కలలు పండగా నా కలలు పండగ అమ్మా అని పిలవ రావయ్యా పిలువా రావయ్యా ...

శ్రీనివాసుడే వకులకు చిన్ని కృష్ణుడై తోచెను వకుల మాతృత్వపు మధురిమతో సేద తీర్చెను ||పల్లవి2||

ఆకాశరాజ పుత్రిక అసమ సౌందర్య వల్లిక అరవిరి నగవుల అల్లరులు కురియుచు

ఆటలాడుతూ ఉండగా మత్తగజము తరిమెను బేల మనసు బెదిరెను

వేటనాడగా వచ్చిన శ్రీహరి ఎదపై ఒదిగెను

గతజన్మల అనుబంధాలేవో రాగవీనలుగా మ్రోగెను అనురాగారంజితములాయెను

వడ్డికాసులిస్తానని కుబేరుడిని ఒప్పించి అప్పు చేసి పెళ్ళికొడుకు అయ్యె ఆది దేవుడు

అంగ రంగ వైభవమున అఖిల లోక సమక్షమున పద్మావతిపతి ఆయెను పరంధాముడు

సకల సురలు ప్రార్థింపగ శ్రీదేవిని భూదేవిని ఎదను నిలుపుకున్నాడు వేంకటేశుడు

ఆపదమొక్కులవాడై అభయమునిచ్చెడివాడై ఆపదమొక్కులవాడై అభయమునిచ్చెడివాడై

సప్తగిరుల వెలసినాడు శ్రీనివాసుడు గోవింద గోవింద గోవింద ......................

www.telugulyrics.org